

- అందుకు ఎదురవుతున్న సవాళ్లేంటి కేంద్రం అనుసరిస్తున్న ప్రణాళికలు ఏంటి ?
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక దేశీయంగా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను 300 బిలియన్ల డాలర్ల రూ.25 లక్షల కోట్ల గరిష్టానికి చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం

## వచ్చే ఏడాదికి రూ.300 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ లక్ష్యాన్ని సాధిస్తారా..?

తీసుకుంటున్న చర్యలు ఏమిటి అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం లోక్ సభలో ప్రశ్నించారు. సవాళ్లను అధిగమించేందుకు. ఎలాంటి ప్రణాళికను అనుసరిస్తున్నారని అడిగారు. దీనికి కేంద్ర ఇన్ఫర్మేషన్

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఖమ్మం

గురువారం | 7 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 8



## నైపుణ్యం ఉన్న యువతకు...
# ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి భరోసా

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఖమ్మం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏటిసి కేంద్రం ఏర్పాటు
- నూతనంగా ఏటీసీ 6 కోర్సులలో యువతకు శిక్షణ
- టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం టేకుల పల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికతతో అత్యాధునిక వసతులు,ల్యాబ్లు,టాటా టెక్నాలజీస్ సహకారం తో యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్టు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్,ఇంతకుముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని, మెషనరీపై పనిచేస్తూనే పని నేర్చుకుంటారు అవకాశం కలుగుతుందని తెలిపారు.ఉద్యోగాలకు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు,ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా

మిగతా 2 లో...

## కూసుమంచిలో
# రెవెన్యూ లీలలు


- బ్రతికుండగానే.... చంపేశారు.
- దరఖాస్తు చేసుకున్నది బర్త్ సర్టిఫికెట్ కోసం.. ఇచ్చింది డెత్ సర్టిఫికెట్


ఇదేంటని అడిగితే... అసభ్యంగా ప్రవర్తించిన ఉద్యోగి

క్రమశికణా చర్యలు తీసుకోవాలంటున్న బాధిత మహిళా

**పాలేరు ఆర్సీ, ఆగస్టు 06, ప్రజాజ్యోతి:** బ్రతికి ఉన్న ఓ చిన్నారిని చంపేశారు. బయటకాదండీ బాబు. ఆన్ లైన్ లో. రెవెన్యూ లీలలు ఆ విధంగా ఉన్నాయి.. తన కుమార్తేకు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలని సదరు మహిళా దరఖాస్తు చేసుకుంటే. డెత్ సర్టిఫికెట్ ను ఇచ్చి చేతులు దులుపుకున్నారు రెవెన్యూ ఉద్యోగులు. ఇదేంటని ఆ ఉద్యోగిని అడిగితే ఇది ఇచ్చేడు ఎక్కువ అంటూ అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధిత మహిళా మీడియా ముందు వాపోయింది. ఈ సంఘటన

మిగతా 2 లో...







## సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య చారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది : తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తుమ్మల అన్నారు.పినపాక నియోజకవర్గం మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అయోధ్య చేసిన సేవలు మరువలేనివి మృతి సిపిఐ పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటు. నాలుగు దశాబ్దాల పాటు ప్రజాహక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన అయోధ్య ఇక లేరు అన్న విషయం చాలా బాధాకరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నను అన్నారు.

## మూగజీవాలు, పాడిపశువుల ఆరోగ్య సంరక్షణ లో పశువైద్యులు అప్రమత్తంగా ఉండాలి

- ఖమ్మం రాపర్తినగర్ లోని ప్రభుత్వ పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక మూగజీవాలకు వైద్యులు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాలని, పశు వైద్యానికి అవసరమయ్యే మందుల కొరత రానివ్వ కుండా చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం ఖమ్మం బైపాస్ రోడ్ రాపర్తినగర్ లోని ప్రభుత్వ జిల్లా పశు వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పశు వైద్యశాలలో ఉన్నటువంటి మందులు, స్కానింగ్ రూం,శస్త్రచికిత్సల ధియోటర్,ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాలు

మిగతా 2 లో...

# కూసుమంచిలో రెవెన్యూ లీలలు

(మొదటి పేజీ తరువాయి...)
కూసుమంచి మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన కడారి మాద విద్య అనే రెండున్నర ఏళ్ళ బాలిక బర్త్ సర్టిఫికెట్ కోసం పుట్టిన ఆరు నెలల తరువాత దరఖాస్తు చేసుకోగా పంచాయతీ లో రికార్డులు లేనందున తహసీల్దార్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోమని పంచాయతీ కార్యదర్శి చెప్పారు. కాగా సదరు బాలిక తల్లిదండ్రులు సంవత్సరం క్రితం బాలిక బర్త్ సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అప్పటి నుండి అవి సరిగా లేవు ఇవి సరిగా లేవంటూ రెవెన్యూ ఉద్యోగి కాలయాపాన చేశారు. ఆగస్టు 4 వ తేది బర్త్ సర్టిఫికెట్ కోసం కార్యలయానికి వెళ్లగా బర్త్ సర్టిఫికెట్ తహసీల్దార్ కార్యాలయం ముద్ర వేసి మరి చేతికి అందించారు. తన బిడ్డకు బర్త్ సర్టిఫికెట్ వచ్చిందని సంతోష పడిన బాలిక తల్లి మమత కొద్ది సేపు తరువాత ఆ సర్టిఫికెట్ ను చూడగా షాక్ కు గురైంది.

### బర్త్ సర్టిఫికేట్ బదులు. డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన రెవెన్యూ శాఖ

తన బిడ్డకు బర్త్ సర్టిఫికెట్ బదులు డెత్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు చిన్నారి తల్లి గమనించింది. షాక్ గురైనా తల్లి మమతా చాలా సేపు బాధపడింది. తక్షణమే రెవెన్యూ ఆఫీస్ కు వెళ్ళి డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన ఉద్యోగిపై మండిపడింది. అధికారిని ఇది ఏమిటని అడుగగా వెంటనే ఆమే దగ్గర నుండి లాక్కొని చింపివేసినట్లు బాధిత మహిళా తెలిపింది.

### బర్త్ సర్టిఫికేట్ ఇచ్చిన. అందులో తప్పలు

ఓ తప్పు చేస్తే. ఆ తప్పుకు మరో తప్పు చేస్తారంటే ఇదేనేమో. డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన రెవెన్యూ అధికారులు, దానిని తీసుకుని బర్త్ సర్టిఫికెట్ అందించారు. కానీ అందులో ఎక్కడ డెలివరీ అయినా వివరాలు నమోదు చేయలేదు. అది పంచాయతీ సెక్రటరికి చూపించగా ఆయన వెనక్కి పంపించాడు. దీంతో ఆగ్రహంతో ఉన్న మమత తిరిగి రెవెన్యూ ఆఫీస్ కు వచ్చి హాస్పిటల్ వివరాలను నమోదు చేయాలని అడిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఆ ఉద్యోగి మమత పై దురుసుగా ప్రవర్తించాడని మమతా వాపోయింది. నేను నీకు ఇది ఇవ్వడమే ఎక్కువ, అసలు నేను నీకు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వను. తహసీల్దార్ ను వెళ్లి అడుక్కోపో అంటూ ఆమెను తీవ్రంగా మందలించాడు. దీనితో వారు తహసీల్దార్ ను కలవడానికి వెళ్లగా తహసీల్దార్ రవి కుమార్ కోర్టు పని ఉండి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో బాలిక తల్లిదండ్రులు మీడియా మిత్రులను ఆశ్రయించగా, అసలు విషయం బయటకు పొక్కింది.

### చర్యలు తీసుకోవాలని డిమాండ్

రెవెన్యూ శాఖలో ఉద్యోగులు తప్పులు మీద తప్పులు చేస్తున్నారు. పనుల నిమిత్తం కార్యలయానికి వచ్చిన ప్రజలను ఇష్టం వచ్చినట్లు దుషించే అధికారుల పై సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### నేను కోర్టులో ఉన్నాను.. రాగానే విచారణ చేస్తాం: తహసీల్దార్ రవికుమార్

తాను బుధవారం కోర్టు పని ఉండి కార్యాలయానికి రాలేదని, జరిగిన విషయం నాదృష్టికి సదరు బాలిక తల్లిదండ్రులు ఫోన్ లో విషయం తెలిపారని, మీరు మరల రేపు కార్యాలయానికి వస్తే సరి చేసి ఇస్తామని తెలిపినట్లు ఆయన చెప్పారు. కాగా బుధవారం కార్యాలయం లో జరిగిన వివాదం తనకు పూర్తిగా తెలువదని అయన వివరణ ఇచ్చారు.

## వచ్చే ఏడాదికి రూ.300 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ లక్ష్యాన్ని సాధిస్తారా..?

(మొదటి పేజీ తరువాయి...)
టెక్నాలజీ ఐటీ , ఎలక్ట్రానిక్స్ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు.2014-15లో ఎలక్ట్రానిక్ గూడ్స్ ఉత్పత్తులు రూ.1.9 లక్షల కోట్లు గా ఉన్నాయని, 2024-25 నాటికి రూ.11.3 లక్షల కోట్లకు చేరాయని,ఆరు రెట్లు పెరిగినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.2014-15 నుంచి 2024-25 దాకా రూ. 3.3 లక్షల కోట్లకు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ఎగుమతి చేరిందని, 8 రెట్లకు పెరిగినట్లు పేర్కొన్నారు.గతంలో దేశంలో రెండు మొబైళ్ల తయారీ పరిశ్రమలు ఉండగా ఈ ఏడాదికి 300 యూనిట్లకు చేరాయని,సగటున మొబైల్ ఫోన్ల ఉత్పత్తి రూ.5.5 లక్షల కోట్లకు చేరిందని వివరించారు.మొబైల్ ఫోన్ల ఎగుమతి రూ. 2 లక్షల కోట్లకు చేరిందని.. ఇది 127% రెట్టింపును అందుకుందని తెలిపారు.దేశీయంగా తయారీని పెంచడానికి.. వ్యూహాత్మక కార్యక్రమాలు చేపడుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.ఐటీ హార్డ్ వేర్ కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు,ఎలక్ట్రానిక్ భాగాలు, సెమీ కండక్టర్ల తయారీని ప్రోత్సహించే పథకం, మేక్ ఇన్ ఇండియాకు ప్రాధాన్యత, ప్రాథమిక కస్టమ్ సుంకం పై మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. వంద శాతం ఎఫ్ డీఐ ని అనుమతించి. దేశంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

## నైపుణ్యం ఉన్న యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి భరోసా



(మొదటి పేజీ తరువాయి...)
డిజైన్ చేసిన పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని వివరించార.10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ.కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు.నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శిక్షకులు, అధికారులుతదితరులు ఉన్నారు.

## మూగజీవాలు, పాడిపశువుల ఆరోగ్య సంరక్షణ లో పశువైద్యులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)
పడుతున్నందున మూగజీవాలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సరైన వైద్యం అందించాలని తెలిపారు.పశు వైద్యానికి అవసరమైన మందుల కొరత రాకుండా, ఉన్నటువంటి మందులను సక్రమంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. పశువైద్యులు నూతన వైద్య సేవలతో కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు అభివృద్ధికి కృషి చేయవలసిందిగా ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పశువుల ఆరోగ్యాలను సంరక్షించాలని అన్నారు. పశువైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.శ్రీనివాసరావు, సీనియర్ వైద్యులు డా.కె.కిషోర్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## క్షేత్ర ప్రదర్శనల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

- పామ్ ఆయిల్ సాగు లాభదాయకం . ఏడిఏ సతీష్
- నానో యూరియాతో అనేక లాభాలు . ఏవో వాణి





**పాలేరు ఆర్సీ ఆగస్టు 6 ప్రజాజ్యోతి:** కూసుమంచి మండలంలోని పోచారం గ్రామంలో నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా మరియు నానో డీఏపీ వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, ఎరువులు ద్రవరూపంలో ఉండటం వల్ల పిచికారి చేసినప్పుడు ఆకుల పైన పడి సమర్థవంతంగా పనిచేస్తాయని, ఈ ద్రవరూప ఎరువులను పురుగుమందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవడం వల్ల రైతుకు పిచికారిపై పెట్టే ఖర్చు,శ్రమ తగ్గుతుందని , కావున రైతులందరూ నానో యూరియాను వినియోగించాలని సూచించారు. అనంతరం అదే గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితం సాగుచేసిన పామాయిల్ పంటను సందర్శించి , రైతులకు పామ్ ఆయిల్ పంటపై అవగాహన కల్పించారు. పామాయిల్ సాగు రైతులకు ఎంతో మేలు అని, 25 నుండి 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని, ప్రభుత్వం కూడా పామ్ ఆయిల్ సాగు చేసే రైతులకు వివిధ రకాల సబ్సిడీలను అందజేస్తుందని కావున రైతులు పామాయిల్ పంట సాగుపై ఆసక్తి చూపాలని తెలియజేశారు. తర్వాత కూసుమంచి గ్రామంలోని వెంకట్రాములు అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో భాస్వరం కరిగించే బ్యాక్టీరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాలేరు జుజ్జులరావుపేట గ్రామాలలో సుమారు 40 ఎకరాలలో నానో యూరియా పిచికారి చేసిన వరి పొలాలను సందర్శించారు. అనంతరం నరసింహులగూడెం కూసుమంచి గ్రామాలలో ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఏఈఓలు సాయిరాం ,సౌమ్య, ప్రియాంక నవీన్ రైతులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు.. హాజరైన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి ఆగస్టు06 ( ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఊపిరిగా,తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకితం చేసిన ప్రొఫెసర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకలను పట్టణంలో యుపిఎస్ పాఠశాలలో బుధవారం తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రొఫెసర్ స్థాయిలో ఉండి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో, ఉద్యమానికి ఊపిరిగా ఉన్నారని, సొంత రాష్ట్రం సంపాదించుకుంటే ఎంతో ఉపాధి కలుగుతుందని, అనేక ఉద్యమాలు చేసి రాష్ట్ర సాధనలో ఎంతో పోరాడి తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడని అన్నారు. ఆయన సిద్ధాంతాలను, భావజావాలను రాబోయే తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి ప్రీ స్కూల్ ను సందర్శించి చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రామారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహిళల పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన జిల్లా అధికారిని డి ఎం హెచ్ వో డాక్టర్ కళావతి భాయ్.



**కల్లూరు ఆగస్టు 06 ప్రజా జ్యోతి :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ బుధవారం కల్లూరు ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అల్పాహారం పడక విద్యార్థినిలు అస్వస్థత గురైన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో వంట శాలను పరిసరాలను పరిశీలించి హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సీజనల్ వ్యాధుల పట్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు ప్రభుత్వ డెలివరీల సంఖ్యను పెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సీతారాం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ వైద్య అధికారి డాక్టర్ నవ్య కాంత్ హెచ్ ఈ ఓ రామారావు ఏఎన్ఎమ్స్ ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆగస్టు 3, 4 తేదీలలో హన్మకొండలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ విభాగంలో అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అభి నందనలు తెలిపారు.జిల్లా కలెక్టర్, జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బుధవారం అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో గెలుపొందిన ఖమ్మం జిల్లా క్రీడాకారులను కలిసి ప్రత్యేకంగా అభి నందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసో సియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలో ఆగస్టు 3, 4 తేదీలలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ విభాగం అథ్లెటిక్స్ ఛాంపి యన్షిప్ పోటీలలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన స్యాట్ జి (SATG) అకాడమీ అథ్లెటిక్స్ క్రీడాకారులు, ఖ మ్మం జిల్లా క్రీడాకారులు పాల్గొని 23 బంగారు, 11 రజత, 11 కాంస్య పతకా లు మొత్తం 45 పతకాలు సాధించారని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలో పథకాలు సాధించిన క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్ యం.డి. గౌస్ ను కలెక్టర్ సన్మానించారు. క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ స్థాయిలో అనేక పథకాలు సాధిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని,ఒలింపిక్స్ పోటీల లో కూడా పాల్గొని పథకాలు సాధించి దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకు ని రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షు లు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి షఫీ క్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ఐ.సి.ఎం.ఆర్ ద్వారా ఆశ కార్యకర్తలకు శిక్షణ పూర్తి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** బుధవారం స్ఫూర్తి మీటింగ్ హాల్ లో మధ్యాహ్నం రెండు గంటలకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం బుధవారం ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడంతో పూర్తి కాగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గత మూడు రోజులుగా ఎంపిక చేసిన పి. హెచ్.సి.ల నుండి ఆశ కార్యకర్తలకు ఉదయం 9 గంటల నుండి సాయింత్రం 4 గంటల వరకుఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంట్రల్ టీండా.డి.ఆర్. స్వాతి, ప్రాజెక్ట్ సైంటిస్ట్, డాక్టర్ రోహిత్ గగ్రా, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ లు శిక్షణ ఇచ్చారు.శిక్షణలో భాగంగా రేపటి నుండి ఒక్కొక్క ఆశ కార్యకర్తతో పాటు శిక్షణ పొందిన ఐ.సి.ఎం.ఆర్.సర్వే యర్లు ఆ పరిధిలోని గృహములను ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు సందర్శించి హైపర్ టెన్షన్,మధుమేహం వ్యాధిగ్రస్తులు మందులు వాడుతున్నారా,లేదా,వ్యాధి కంట్రోల్ లో వుందా,లేదా,జీవన విధానాలు మార్చుకున్నారా,లేదా,మందుల డోస్ తగ్గిందా,పెరిగిందా తెలుసుకొని సలహాలు,సూచనలు ఇవ్వాలని,మానసిక ప్రశాంతత అలవర్చుకోవాలని, నిరాశ,నిస్పృహలకు లోను కావద్దని,మంచి పోషకాహారం తీసుకోవాలని, సరిపడా నిద్ర పోవాలని, అవసరం మేరకు విశ్రాంతి తీసుకోవాలని పేషంట్లకు తెలియజేయాలనీ, సర్వేయర్లు సేకరించిన డాటా ను ఐ.సి.ఎం.ఆర్.విశ్లేషణ చేసి మార్గదర్శకాలు అందిస్తారని, సర్వే సమయంలో అవసరమైనవారికి పరీక్షలు కూడా నిర్వహిస్తారని,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు.మూడు రోజులుగా శిక్షణ ఇచ్చిన రాష్ట్ర శిక్షకులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు,డెమో సుబ్ర హ్మణ్యం,హెల్త్ ఎడుకేటర్ మురళీ, డి.డి.ఎం. నాగరాజు,డాటా ఎంట్రీ ఆపరేట ర్ చారి, ప్రాజెక్ట్ క్వాలిటీ సూపర్వైజర్ మాలతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖానాపురం విద్యుత్ శాఖ ఆవరణంలో ఉన్న ఆచార్య జయశంకర్ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అసోసియేషన్ స్టేట్ కమిటీ సభ్యుడు బి బాబు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. కొత్తపల్లి జయశంకర్ అని 2014వ సంవత్సరంలో మొట్టమొదటి విగ్రహం ఖమ్మం ఖానాపురం హవేలి విద్యుత్ శాఖలో ప్రాంతంలో నెలకొల్ప బడిందని అది మాకెంతో సంతోషంగా ఉందని అన్నారు .ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అసోసియేషన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎం రాధాకృష్ణ , ట్రెజరర్ సాంబశివరావు , డి ఈ ఎన్ నాగరత్నం ,ఎడిఇ జి. కవిత ఏ ఈ లు పివి అప్పారావు , జి మధు ,ఎస్ కృష్ణవేణి , ఆర్టిషన్ ఎస్ సురేందర్ రెడ్డి మరియు ఏ ఈ , ఏ డి ఈ , డి ఈ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

- అవగహన సదస్సులో ఎస్సై వెంకన్న

**బోనకల్,ఆగస్టు 06,(ప్రజాజ్యోతి):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ ,కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధిగా ఎస్సై పొదిల వెంకన్న హాజరయ్యారు.ఈ సందర్భముగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా తాము సైబర్ నేరానికి గురి అయ్యాయని గ్రహించిన వెంటనే 1930 కు కాల్ చేయాలని సూచించారు.అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు,ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని,ఈవీటీజింగ్ కు పాల్పొడద్దని హెచ్చరించారు. క్రమశిక్షణతో మెలగటం,తల్లిదండ్రులను,గురువులను గౌరవించటం,లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించడం విద్యార్థుల కర్తవ్యం అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు జోనాతన్ బాబు,ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,కళాశాల విద్యార్థులు,మండల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు




**కల్లూరు ఆగస్టు 06 ప్రజా జ్యోతి :** మధ్యాహ్న భోజనం కార్మికుల అక్రమ అరెస్టులను ఉద్యమాలను ఆపలేరని సిపిఐ ఏఐటియుసి మండల సమితి లు బుధవారం జరిగిన సమావేశంలో ఖండించారు. పెండింగ్ వేతనాలు బిల్లు లుకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నెలకు పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకు ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నాకు వెళ్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను బుధవారం ముందస్తుగా అరెస్టు చేయడంతో మండల కార్మిక సంఘాలు కమిటీలు ఖండించాయి. బుధవారం సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉద్యమాన్ని ఈ విధంగా అణగదొక్కేందుకు ప్రయత్నించడంతో అరెస్టులు చేయడం తో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బుధవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. ఆందోళనలు సమ్మెలు చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని ఈ విషయమై ప్రభుత్వం అరెస్టు చేయడం పాఠశాలలో గత నవంబర్ నుంచి నేటి వరకు ఇప్పటి వరకు సుమారుగా కోటి రూపాయలు వరకు ఒక్క మండలం వరకే బకాయిల రావాల్సి ఉండగా నేటి వరకు ఖాతాలలో జమ కాకపోవడం అప్పులు పాలై కుటుంబాలు పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. మరో వారం రోజుల్లో బిల్లులు వేతనాలు పడనిచో నిరవధిక సమ్మె చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అధ్యక్షులు పాగా సత్యావతి నాయకులు పరిగడుపుసుశీల, నాగేంద్ర, అలివేలు, మారెమ్మ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఢిల్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలను కలిసిన అడపా అనిల్ చౌదరి





**తల్లాడ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సత్తుపల్లి, పాలకుర్తి ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, యశస్విని రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా యువజన విభాగం నాయకులు, యువ నేత అడపా అనిల్ చౌదరి కలిశారు. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వారిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలను ఆయన కలిసి కొద్దిసేపు చర్చించారు. అనంతరం అనిల్ చౌదరి మాట్లాడుతూ రాజకీయంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనకెంతో ఇష్టమైన నాయకుడని పేర్కొన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలను కలవడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కోరారు.

## తల్లాడలో ద్విచక్ర వాహనాలు సీజ్



**తల్లాడ, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి ):** తల్లాడలో బుధవారం ఎస్సై వెంకట కృష్ణా ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు.ఈ వాహనాల తనిఖీ పక్రియలో భాగంగా నంబర్ ప్లేట్స్ లేని దాదాపు 51 వాహనాలు పైగా సీజ్ చేసి,కేసు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై. వెంకటేష్, సిబ్బంది ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బహదూర్, సీతారాములకు ఘన సన్మానం



**తల్లాడ, ఆగస్టు 6 ప్రజా జ్యోతి :** తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి బహు దూర్, దేవబత్తిని సీతారాములను టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు, వైరా ఎస్సె రామారావు, తల్లాడ తహాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు సన్మానించారు. బుధవారం తల్లాడ లోని ఆర్.బి గార్డెన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శు లతో పాటు గౌరవ అధ్యక్షులు టీకే ప్రసన్నన్ కమిటీ బాధ్యులను శాలువాలు పూల మాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొడ్ల బాబురా వు, ఇటికల చలపతి గౌడ్, ఇస్నేపల్లి శ్రీనివాస్, ఇనపనూరు కుటుంబరావు, నారపో గు ప్రసాద్, జి నరసింహారావు, గొల్లమందల ప్రేమ్ కుమార్, కొత్తపల్లి విజయ్, కాం పాటి రవి, బానోతు నరేష్, రేగళ్ల శ్రీను, బోనాసీ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**బోనకల్,ఆగస్టు 06,(ప్రజాజ్యోతి ):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించారు.ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలతో అలంకరించి నివాళులు అర్పించారు.ప్రిన్సిపాల్ నళినిశ్రీ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ను తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారన్నారు.కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్, చరిత్ర అధ్యాపకులు అంతోటి తిరుపతిరావు విద్యార్థులకు జయశంకర్ సార్ యొక్క చరిత్రను,ఆయన ఔన్నత్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు జోనాతన్ బాబు,ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగ,వృద్ధుల మహా గర్జన సన్నాహక సదస్సును జయప్రదం చేయండి



**బోనకల్,ఆగస్టు 06, (ప్రజాజ్యోతి):** మండల పరి ధిలోని రాయన్నపేట గ్రామంలో వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల సమావేశ అవగాహన సదస్సును ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి సాగర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి మండల అధ్యక్షుడు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలవంతపు నరసింహారావు మాదిగ హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ.. ఈనెల 8న మధిర లో జరగబోయే చేయూత పింఛన్ దారుల మహా గర్జన సన్నాహక సదస్సు జయప్రదం చేయాలనీ,అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆసరా పింఛన్ పెంపు హామీ నిలబెట్టుకోవాలని లేని యెడల పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే ఈ పోరాటంలో ఈనెల 13న హైదరాబాదులో నిర్వహించే చేయూత పింఛన్ దారుల మహా గర్జనతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యామని హెచ్చరిం చారు, పింఛన్ పెంపుదల చేస్తారా లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు,వితంతువులు,ఒంటరి మహిళలు పాల్గొన్నారు.

# లక్షల్లో గ్రామ సమాఖ్య నిధుల అవకతవకలు?

- కొరవడిన ఉన్నత అధికారుల పర్యవేక్షణ
- అందుబాటులో లేని ఏ.పి.యం
- అవకతవకల్లో సూత్రధారులు పాత్రధారులు ఎవరు?
- కలెక్టర్ చే విచారణ జరిపించాలని పలువురు డిమాండ్



**బోనకల్,ఆగస్టు 06,(ప్రజాజ్యోతి ):** దేశానికి గ్రామీణ ప్రాంతాలే పట్టుకొమ్మలని గ్రామీణ ప్రాంతాల్లో సమాఖ్య సంఘ సభ్యులను అర్థికంగా బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యం జిల్లాలో నీరుగారిపోతోంది.స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మహిళలల్లో సామాజిక ఆర్థిక అభివృద్ధితో పాటు రాజకీయ చైతన్యం కల్పించాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం మండలంలో పలు గ్రామాలల్లో కొందరు గ్రామదీపికల చేతివాటంతో మహిళా సంఘాల సభ్యుల నిరక్షరాస్యత వల్ల అబాసుపాలవుతుంది. ఫలితముగా స్వయం సహాయక సంఘాలలో పేదమహిళలు ఆర్థికంగా పలు రకాల ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాలలో గ్రామ గ్రామ దీపికలు సీసీ లతో కుమ్మక్కై ప్రభుత్వ నిధులను దారి మళ్ళిస్తూ దుర్వినియోగం చేస్తున్నారని పలు గ్రామాలలో సభ్యులు బహటముగా చర్చించుకొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని గోవిందాపురం(ఏ) గ్రామానికి చెందిన పొదుపు మహిళా సంఘాల సభ్యులు తమ గ్రూపుల్లో నిధులు అవకతవకులు జరిగాయని,వాటిపై విచారణ చేపట్టాలని సుమారు 40 మంది మహిళలు మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ కార్యాలయ భవన్ వద్దకు చేరుకు న్నారు.ఆ సమయంలో ఏపీఎం కొట్టే వెంకటేశ్వర్లు తన కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో గ్రూప్ సభ్యులు ఫోన్ ద్వారా తమ సమస్యను వివరించడానికి ప్రయత్నం చేశారు. ఏపీఎం ఫోన్లో అందుబాటులోకి రాకపోవడంతో ఆయన కోసం సుమారు ఐదు గంటలు వేచి చూసిన మహిళలు, తీవ్ర ఆవేశానికి గుర్రై,ఏపీఎం వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. గ్రూప్ సభ్యుల వద్ద పొంతన లేకుండా డబ్బులు వసూలు చేసుకుంటూ సీసీ,గ్రామ దీపికలు తప్పుడు లెక్కలు రాస్తూ అధిక మొత్తంలో డబ్బులు మింగేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తప్పుడు లెక్కలతో పాటు,బ్యాంకు వడ్డీ కంటే ఎక్కువగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ,క్లస్టర్ సీసీ గ్రామ దీపిక లెక్కలు చెప్పకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని గ్రూప్ సభ్యులు కోరుతున్నారు.

### అధికారుల పర్యవేక్షణ లేని గ్రామ సమాఖ్యలు:

క్షేత్రస్థాయిలో నెల నెల పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఆఫీసులకు పరిమితం అవుతున్నారు. ప్రకటనలు కాగితాలకే పరిమితం అవుతున్నారనీ, వాస్తరూపంలో కార్యరూపం దాల్చిన దాఖలాలు లేవని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు. పలుమార్లు గ్రామ సమాఖ్యల్లో చేతివాటం జరుగుతుందని కంప్లైంట్ లు వచ్చినా క్రింది స్థాయి సిబ్బంది నుంచి సంభందిత అధికారులకు తాయిలాలు అందడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యాడనీ వారు వాపోతున్నరు.ఎదో సంఘటన జరిగినప్పుడు ఉన్నతస్థాయి అధికారులు వచ్చి మమ అనిపిస్తున్నారనీ అంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ బోనకల్ మండల సమాఖ్యపై వెంటనే విచారణ జరిపించి వారికీ న్యాయం చేయాలని కోరుతున్నారు.

### ఏపిఎం వెంకటేశ్వర్లు వివరణ:

ఇదే విషయమై ఏటీఎం కొట్టే వెంకటేశ్వర్లను వివరణ కోరగా దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతామ ని,విచారణ పూర్తయ్యేంతవరకు గ్రామ దీపికను విధులకు దూరంగా ఉంచు తామని తెలిపారు,గ్రూప్ సభ్యులకు న్యాయం చేకూరే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

## కూసుమంచిలో కరెంట్ మోటార్లు, టైర్లు దొంగల అరెస్ట్



**పాలేరు ఆర్సీ ఆగస్టు06 ప్రజా జ్యోతి :** కూసుమంచి పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ చోరీ ఘటనను పోలీసులు భద్రంగా ఛేదించారు. బుధవారం ఉదయం కూసుమంచి నుండి నాను తండా వెళ్తున్న రోడ్డులో శివాలయం దగ్గర వాహన తనిఖీ లు చేపట్టిన పోలీసులు, అనుమానాస్పదంగా మూడుమంది వ్యక్తులు మూడు మోటార్ సైకిళ్ళపై ప్లాస్టిక్ బస్తాలతో వెళ్తుండగా వారిని ఆపేందుకు యత్నిం చారు. అయితే వారు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించడంతో స్థానిక పోలీసులు అప్రమత్తమై వారిని పట్టుకున్నారు.విచారణలో వారు ఇటీ వల కాలంలో ఈశ్వర మాదారంలో దొంగతనానికి పాల్పడి ఐదు కరెంట్ మోటార్లు, పాలేరు పరిధిలోని హట్యా తండలో చిన్న కాలువ వద్ద ఏడుమంది రైతుల మోటార్లు చోరీ చేసినట్టు ఒప్పుకున్నారు. దొంగల వద్ద నుంచి 14 కిలోల కాపర్ వైర్, 7 కరెంట్ మోటార్లు, మూడు వాహన టైర్లు, దొంగతనానికి ఉపయోగించిన మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కూసుమంచికి చెందిన పుట్ట నరేష్ అలియాస్ శ్రీను (27), యాట రాజు (24), నిమ్మల రమేష్ (40), నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు. గ్రామీ ణ ప్రాంతాల్లో ఇటువంటి దొంగతనాలు పెరుగుతున్న తరుణంలో, ఈ అరెస్టులు రైతుల్లో భద్రతా నమ్మకాన్ని కలిగించాయని పోలీసులు పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సైబర్ జాగృక్త దివస్ లోభాగంగా బుధవారం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి.సిహెచ్.ఆర్.వి.ఫణీందర్ ఖమ్మం సైబర్ నేరాలపై ,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.దీనిలో భాగంగా వ్యాపార పెట్టుపడి మోసాలు, క్రెడిట్ కార్డ్,అనధికార లావాదేవిల మోసం, వాణిజ్య ప్రకటనలు–డెలివరీ చేయని వస్తువుల సేవల మోసం లోన్ ప్రాడ్ డిజిటల్ అరెస్టు వంటి నకిలీ మొబైలు అప్లికేషన్, వాట్సాప్,టెలిగ్రామ్ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పంపి ఈ పథకం ద్వారా లాభం పొందుతారని ప్రలోభపెడతారు.ఒకసారి అప్లికేషన్ ఇనస్టాల్ చేసిన తరువాత వినియోగదారుడి ఫోన్ లో గల ఓటీపీ లు, బ్యాంక్ వివరాలు, చోరీ చేస్తున్నది.రాజస్థాన్ , బీహార్ వంటి రాష్ట్రాలలో పలు కేసులు నమోదు అయ్యాయి. వాట్సాప్ లో అనుమానాస్పద లింకులు క్లిక్ చెయ్యరాదు. ఓటపి లు ,బ్యాంక్ వివరాలు షేర్ చేయకండి. సైబర్ నేరస్తులు పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో మీషో,ఫ్లిప్కార్ట్, అమజాన్,పేర్ల ను వాడుతూ,వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా,తక్కువ సమయంలో,డబ్బు సంపాదించవచ్చని, నమ్మకం కలిగిస్తారు। అనధికార లింకులు ,గ్రూప్ లు, ఏపీకే ల పై నమ్మకం పెట్టుకోవద్దు. అని కాలేజీ లో కొన్ని పోగ్రామ్స్ ను ఖమ్మం సైబర్ క్రైమ్ డిఎస్పి సి హెచ్.ఆర్.వి. ఫణిందర్ నిర్వహించి విజేతలకు ప్రశంస పత్రాలను అందజేసినారు .ఈ కార్యక్రమములో , సైబర్ క్రైమ్ డిఎస్పి సి హెచ్.ఆర్.వి.ఫణిందర్,ఎస్ ఐ రంజిత్ కుమార్,ఎస్.ఐ.విజయ్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస రావు కే.నాగేంద్రమ్మ,పి.సుప్రియా,వి.విజయ లక్ష్మి,జి.శ్రీలత, డి.కృష్ణప్రసాద్ ,వైవికృష్ణరావు,కిషన్ రావు,పి. శ్రీనివాస రావు,నాగేశ్వర రావు తెలంగాణ టీజి ఎంఆర్ జెసి కాలేజీ ఆఫ్ ఖమ్మం ప్రిన్స్ పాల్.సిహెచ్ .అఖిల కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యపరిశుభ్రత, పౌష్టికాహారం ఎంతో ముఖ్యం

- స్టేట్ డైరెక్టర్ విజయలక్ష్మి బాయ్



**పాలేరు ఆర్సీ ఆగస్టు 06 ప్రజా జ్యోతి** కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, కళాశాల లో చదువుతున్న బాలికలకు విద్యతోపాటు పౌష్టికాహారం పరిసరాల పరిశుభ్రత పై ఉపాధ్యాలు దృష్టి పెట్టాలని ఎట్లాంటి పరిస్థితుల్లో కూడా. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని స్టేట్ డైరెక్టర్ విజయలక్ష్మి బాయ్ అన్నారు కూసుమంచిలోని కేజీబీవీ పాఠశాలను. ఆమె సీ ఎం ఓ రాజశేఖర్ తో కలిసి బుధవారం సందర్శించారు. విజయలక్ష్మి మాట్లా డుతూ భోజనం వడ్డించే సమయం తో పాటు వండటం. పాత్రలు స్టోర్ విద్యా ర్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని సూ చించారు. కేజీబీవీ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి రోజువారి మెనూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా పాఠశా ల పరిసరాలను పరిశీలించారు కిచెన్ తనిఖీ చేశారు. స్టోర్లో నిల్వలు వాటి నా ణ్యతను కూడా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదా ర్థాల తో పాటు స్నాక్స్ ని కూడా పరిశీలించా రు విద్యార్థులతో కలిసి భోజనం చేసి అనంతరం తరగతి గదుల్లో ఉపా ధ్యాయులు బోధిస్తున్న పాఠాలను అడి గి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఇటీవల కొన్ని పాఠశాల కళా శాల లో విద్యార్థుల ఆహార పదార్థాలపై వస్తున్న విషయాలను గమనించి భవిష్య త్తులో అలాంటివి జరగకుండా పాఠశాల బాధ్యులతో పాటు ఉపాధ్యా యులు విద్యార్థుల ఫుడ్ లీడర్లు కూడా బా ధ్యత తీసుకోవాలని సూచించారు.. కూ సుమంచి కస్తూర్బా పాఠశాల, కళా శాలలో టాయిలెట్స్. మంచినీటి ని పరిశీలించారు.సీ. ఎం ఓ రాజశేఖర్ మా ట్లాడుతూ పాఠశాలలో నిత్యం విద్యా ర్థుల ఆహారంతో పాటు.. విద్య వారి శా రీరక ఆరోగ్యం పౌష్టికాహారం వంటి వాటిపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాల ని కోరారు. ముఖ్యంగా కేజీబీవీలో మొ త్తం బాలికలే ఉండటం వల్ల.. జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పాఠశాల కళా శాల ప్రారంభం నుండి కామన్ ఎగ్జా మ్స్ తో పాటు పోటీ పరీక్షలకు విద్యా ర్థులను తయారు చేయాలని కోరారు. ఇంచార్జ్ రాజకుమారి కళాశాల. పాఠశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ చదువు డ్వాక్రా మహిళలకు ఎంతో మేలు



**కారేపల్లి, ఆగస్టు 6, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం ఐకెపి కార్యాలయంలో బుధవారం సింగరేణి మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పిడమర్తి వెంకటేశ్వర్లు ఓపెన్ స్కూల్ సబ్జెక్టు పైన ఐకెపి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశమునకు ముఖ్య అతిథిగా ఓపెన్ స్కూల్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు హాజరు అయి ఓపెన్ స్కూల్ విద్యా విధానం గురించి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ సంఘం లీడర్లు మధ్యలో చదువు మానేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసే విధంగా వారిలో చైతన్యాన్ని నింపి అవగాహన కల్పించి పదవ తరగతి ఇంటర్ పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా అందరితోటి పరీక్ష ఫీజులు కట్టించాలని వారిని సింగరేణి హై స్కూల్ సెంటర్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాయదలుచుకున్నవారు గ్రామస్థాయిలో పని చేస్తున్న గ్రామదీపికలను/VOA లను.. ఐకేపీ మండల సిబ్బంది, కమ్యూనిటీ కోఆర్డినేటర్లను అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ను సంప్రదించాలని, పదవ తరగతికి 1150 రూపాయలు, ఇంటర్మీడియట్ కు 1500 రూపాయలు మీసేవ సెంటర్లో చెల్లించి అట్టి రసీదును పొంది సింగరేణి మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ కారేపల్లి ఓపెన్ స్కూల్ సెంటర్లో అడ్మిషన్ పొందగలరని పేర్కొన్నారు. ఆగస్టు 18 వ తారీకు వరకు అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చును. అపరాధ రుసుము తోటి ఆగస్టు 25వ తారీకు వరకు చెల్లించవచ్చును పదవ తరగతికి వంద రూపాయలు ఇంటర్మీడియట్ కు 200 రూపాయలు జరిమానా తో చెల్లించవచ్చును. జత పరచవలసినవి sc/st వారు కులం సర్టిఫికెట్ సబ్మిట్ చేయాలి. ఈ సమీక్ష సమావేశంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు టి. అనిల్ కుమార్, బి. చైతన్య, ఎస్ కే సొందు, పగడాల పుష్ప, గౌస్య బేగం, విజయలక్ష్మి జయపాల్ అకౌంటెంట్ నాగలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పోరాట యోధులు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

- యువజన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** బుధవారం తుమ్మల నాగేశ్వర క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పోరాట యోధులు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను కాంగ్రెస్ యువజన నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరినో ఎదిరించి పోరాడిన మొట్ట మొదట తెలంగాణ పోరాట యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ ని అన్నారు. అదేవిధంగా ప్రజా కవి,గాయకుడు,యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్ని స్మరిస్తూ తన గళంతో ప్రజలకు దగ్గరై ప్రజల్లో చైతన్యవంతం తెచ్చిన గద్దర్ కి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు నరాల నరేష్,తుంపాల కృష్ణమోహన్,ఎస్.కె లతీఫ్,కమతం రామకృష్ణ ,దండా ప్రసాద్,బొమ్మ ఉదయ్,కుక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్

- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**బోనకల్,ఆగస్టు06,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు.తెలంగాణ మలిదశ ఉద్యమ రథసారథి కేసీఆర్ కి అనునిత్యం అండగా ఉంటూ.. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కమల్ రాజు అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉంది అని కమల్ రాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు అందని ప్రభుత్వసాయం

- ప్రతి కూలీకి ప్రభుత్వం భీమా చెల్లించాలి
- వ్యవసాయకార్మిక సంఘం



**కారేపల్లి, ఆగస్ట్ 6, ప్రజా జ్యోతి :** వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం సాయం అందటం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం సింగరేణి మండల కేంద్రం కారేపల్లి పెద్దమ్మగడ్డలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎంతో కీలక పాత్ర పోషించే వ్యవసాయ కూలీల పట్ల పాలకులు వివక్షత చూపుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో కూలీలకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కార్యరూపం దాల్చలేదన్నారు. కూలీలకు రూ.12వేలు, ప్రతి మహిళకు రూ.2500 పథకాలపై ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. ప్రమాదంలో గాయపడిన, మృతి చెందిన కూలీలకు పరిహారం రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. కూలీకు భీమా పైకాన్ని ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న కూలి రెట్లు పెరగటం లేదన్నారు. కూలి రెట్లు పెంచండి అంటే నేరంగా భావిస్తున్నారన్నారు. కూలీ రెట్ల పెంపు కోసం ఐక్యంగా పోరాడాలన్నారు. అనంతరం కారేపల్లిలో వ్యవసాయకార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాసిన్ని నాగేశ్వరరావు, తురక రాంబాబు, తాళ్లూరి చంద్రకళ, దిండు ఈశ్వరమ్మ, ఇదిగాని గోపమ్మ, గంగరబోయిన జానకమ్మ, తోకల పద్మ, మేకల రమేష్, తురక కోటయ్య, రవి, వెంకటమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో మహిళా దొంగ అరెస్ట్, చోరీ సొత్తు రికవరీ

- శాఖ చక్కంగా కేసును చేదించిన ఎస్ఐ కూచిపూడి జగదీష్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 6, ప్రజా జ్యోతి :** తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో మే 23 న పగిళ్ల రామకృష్ణ ఇంట్లో దొంగతనం జరిగి బంగారం, వెండి వస్తువులు ( బంగారపు నెక్లెస్ –1, ఉంగరాలు –2, చెవిదిద్దులు –2, మాటీలు –2, ఒక జత వెండి పట్టీలు, వెండి మొలత్రాడు –1) సుమారుగా లక్ష రూపాయల విలువ గల బంగారు, వెండి వస్తువులు దొంగిలించబడినవి. అట్టి నేరానికి పాల్పడిన డోర్నకల్ మండలానికి చెందిన మహిళను పట్టుకొని విచారించగా, తనే చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో ఆమె వద్ద నుండి బంగారం, వెండి వస్తువులు రికవరీ చేయడం జరిగింది. ఆమెను ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్టు నందు హాజరుపరచడమైనది. చాకచక్యంగా కేసును చేదించిన ఎస్సై కూచిపూడి జగదీష్ కు రామకృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తల్లి పాలు బిడ్డకి శ్రేష్టమైనవి వ్యవసాయ అధికారిని రూప



**కల్లూరు ఆగస్టు 06 ప్రజా జ్యోతి:** కల్లూరు మండల పరిధిలో ముచ్చవరం గ్రామ పంచాయతీలో అంగన్వాడి కేంద్రం నందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, ఈ ముర్రుపాలు తాగటం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని తెలియజేసి తల్లులకు బాలింతలకు గర్భిణీలకు సూపర్వైజర్ తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సులోచన శైలజ వెంకటలక్ష్మి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.